www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
ఆదివారం | జనవరి 26, 2025 | సంపుటి-1 | సంచిక-45 | పేజీలు-9



# ఆట మొదలెట్టిన గూడెం !

తమ్ముని అరెస్టు చేసిన ఖాకీపై బదిలీ పంజా

అభయహస్తం అందాకే పెను మార్పులు

పంతం నెగ్గించుకుంటున్న మహిపాలుడు

రచ్చకెక్కుతున్న ఆధిపత్య పోరు

పార్టీలో పెరుగుతున్న చీలికలు

అయోమయంలో కార్యకర్తలు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరుకుంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి, కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్‌గౌడ్ మధ్య వర్గపోరు ఏకంగా దూషణలు, నిరసనలు, దాడులకు దారి తీయడంతో కాంగ్రెస్ అధిష్టానం తీవ్రస్థాయిలో సీరియస్ అయినట్లు తెలిసింది. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై చర్యలకు పూనుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలావుండగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో, నియోజకవర్గంలో తన మార్క్ చూపెట్టడానికి దూకుడుగా వ్యవహరిస్తున్నారా అంటే అవుననే సమాధానం వస్తుంది. గురువారం కాట శ్రీనివాస్‌గౌడ్ వర్గీయులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి..నిరసన నేపథ్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. అందులో భాగంగానే గతకొంత కాలంగా నియోజకవర్గంలో తన మార్క్ చూపిస్తున్నట్లు తెలుస్తోంది. - (ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

2

# దేశంలో బీజేపీ బుల్డోజర్ పాలన




పెట్టుబడీదారుల కోసం కార్మిక చట్టాలు అణచివేత

బ్రిటీష్ పాలనను తలపిస్తున్న మోడీ సర్కార్

తెలంగాణలో సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం

తెలంగాణ, కర్ణాటకలో బీజేపీకి అనుకూలంగానే ప్రభుత్వాలు

సీపీఎం మహాసభలో పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్

3




## ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెన్షన్

పిల్లలతో పనిచేస్తున్నారన్న ఆరోపణ

కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసిన డీఈఓ

3

## పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

ఎన్నో పోషకాలు ఉన్న బియ్యంపై లబ్దిదారుల విముఖత

రేషన్ దుకాణాలు, లబ్దిదారుల నుంచి నేరుగా కొనుగోలు

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

రోజుకు క్వింటాళ్ల లో తరలింపు

దళారులను ఏర్పాటు చేస్తున్న మిల్లర్లు ?



3

# ఆట మొదలెట్టిన గూడెం !

## తమ్ముని అరెస్టు చేసిన ఖాకీపై బదిలీ పంజా

## అభయహస్తం అందాకే పెను మార్పులు

## పంతం నెగ్గించుకుంటున్న మహిపాలుడు

## రచ్చకెక్కుతున్న అధిపత్య పోరు

## పార్టీలో పెరుగుతున్న చీలికలు

## అయోమయంలో కార్యకర్తలు

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గం నుండి గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. కానీ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. దీంతో ఈ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్‌గౌడ్ తన పట్టు సాధించుకోడానికి తమకు అనుకూలంగా ఉండే అధికారులను బదిలీ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న గూడెం మహిపాల్‌రెడ్డిని రాజకీయంగా అణచివేయడమే కాకుండా ఒంటరిని చేయడానికి ప్రయత్నాలు సాగడంతో నియోజకవర్గం అభివృద్ధి, తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయినప్పటికీ ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేగా ఉన్నా..కాంగ్రెస్ పార్టీలో చేరినా తన పెత్తనం చెలాయించకుండా కుట్రలకు పాల్పడ్డారనేది మహిపాల్‌రెడ్డి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**పంతం నెగ్గించుకుంటున్న గూడెం...**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మహిపాల్‌రెడ్డి పదేళ్ళపాటు పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎదురులేకుండా తన ఆధిపత్యాన్ని చూపించారు. ఒక దశలో తనకు ప్రత్యర్థిగా ఉన్న కాట శ్రీనివాస్‌గౌడ్ ఉనికి లేకుండా చేసేందుకు అధికారులను, నాయకులను తనవైపుకు తిప్పుకొని ఎదురులేదని నిరూపించారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గూడెం గెలుపొందినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ఎమ్మెల్యే తన పట్టును కోల్పోయారు. అప్పటి నుంచి కాంగ్రెస్ నాయకుడు కాటా శ్రీనివాస్ గౌడ్ కనుసన్నల్లోనే నియోజకవర్గ వ్యవహారం నడుస్తోంది. మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కనీసం ఆయన మాట కిందిస్థాయి ఉద్యోగి కూడా వినని పరిస్థితి నెలకొంది. దీంతో తన ఉనికిని కాపాడుకునేందుకు పూర్వవైభవం తెచ్చుకునేందుకు మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరాక కూడా కాటా శ్రీనివాస్ గౌడ్ హవానే నడిచింది. ఎందుకంటే అప్పటికే కాటా తను మాట వినే అధికారులకు నియోజకవర్గంలో బదిలీపై తెచ్చుకున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కాటా దగ్గరకు వస్తే పని జరిగిపోయేలా మారింది. దీంతో అధికార పార్టీలోకి మారినా తన మాట వినేవారు లేకపోయేసరికి మహిపాల్ రెడ్డి కలత చెందారు. నేరుగా సీఎంను కలిసి పరిస్థితి వివరించారు. అంతేగాకుండా నియోజకవర్గంలో కాటా శ్రీనివాస్ గౌడ్‌కు అనుకూలంగా పనిచేసే అధికారుల వల్ల తనకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారిని అక్కడినుంచి పంపించేయాలని చెప్పి ఆమేరకు ఆ అధికారులకు అక్కడినుంచి బదిలీచేయించి తనకు అనుకూలమైన అధికారులను తెచ్చుకున్నారు. దీంతో మహిపాల్‌రెడ్డి మొదటి ప్రయత్నంలో తన పంతం నెగ్గించుకున్నారు.

**అభయహస్తం అందాకే దూకుడు...**

నియోజకవర్గంలో తన ఆధిపత్యాన్నిసాధించుకోవడానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తన స్పీడు పెంచారు. ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వచ్చిన తర్వాత పెను మార్పులు సంభవిస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో మహిపాల్‌రెడ్డికి అనుకూలంగా ఉన్న సీఐ స్థాయి అధికారి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతతో జరిగిన గొడవ అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అంతలా మహిపాల్‌రెడ్డి తన ఆధిపత్యాన్ని కొనసాగించారు. తదనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగా కాట శ్రీనివాస్ తన పంతం నెగ్గించుకోవడం జరిగింది. ఎవరైతే దూకుడుగా ప్రవర్తించిన సదరు సీఐని వెనువెంటనే బదిలీ చేయించి తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తిని పెట్టుకున్నారు. మళ్ళీ అదే సీన్ రివర్స్ చేస్తూ గూడెం తనపంతం నెగ్గించుకున్నారు. బదిలీ అయిన సీఐనే తిరిగి మళ్లీ పోస్టింగ్ చేయించడంలో గూడెం మహిపాల్‌రెడ్డి విజయం సాధించారు. కాట శ్రీనివాస్‌కు మద్దతు పలుకుతున్న నేతలకు పరోక్షంగా ఈ చర్యతో షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతేగాకుండా తన సొదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి అరెస్టులో కీలక పాత్ర పోషించిన ఓ సీఐని సైతం బదిలీ చేయించి తొలి పంజా విసిరారన్న ప్రచారం సాగుతోంది.

**ఎమ్మెల్యే ఏ పార్టో చెప్పాలంటున్న కాట...**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఏ పార్టీకి చెందినవారో ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలను అవమానపరుస్తున్నారని ఆరోపిస్తున్నారు. సీఎం రేవంత్ ఫొటోను క్యాంపు కార్యాలయంలో ఎందుకు పెట్టలేదు.. అందుకే కార్యకర్తలు ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. గతంలోనే ఎమ్మెల్యేపై పీసీసీతో సహా మంత్రులకు ఫిర్యాదు చేశానని గుర్తుచేశారు. పదేళ్ల కాలంలో ఎంతోమంది కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టి.. ఇప్పుడు అదే పార్టీలోకి ఎమ్మెల్యే రావడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకుకోవడం లేదన్నారు. దొంగ ఓట్లతో గెలిచిన వ్యక్తి మహిపాల్ రెడ్డి అని ఆరోపించారు. మహిపాల్ రెడ్డి విషయంలో పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని కాటా శ్రీనివాస్హొగౌడ్హొతెలిపారు.

### దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనలో

# సంగారెడ్డి ఉపాధ్యాయుడి ప్రతిభ

సంగారెడ్డి, జనవరి 25 (సిరిన్యూస్) :

జనవరి 21వ తేదీ నుండి జనవరి 25వ తేదీ వరకు ఐదు రోజులపాటు పుదుచ్చేరిలో జరిగిన దక్షిణ భారతదేశ స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మన సంగారెడ్డి జిల్లా నుండి టీచర్ ఎగ్జిబిట్ లో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ర్యాలమడుగు ఉపాధ్యాయుడు యు.వినయ్ కుమార్ రెండవ స్థానంలో నిలవడం జరిగింది.టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో వినయ్ కుమార్ ప్రదర్శించిన "గణిత భావనలను సులభంగా అర్థం చేసుకోవడం" అనే ప్రాజెక్టు ద్వారా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు గణితానికి సంబంధించిన అన్ని అంశాలను సులభంగా నేర్చుకోవడానికి తయారుచేసిన నమూనాలు 'గణితం అంటే రాస్తూ నేర్చుకోవడం కాదు అమరుస్తూ నేర్చుకోవడం' అనే విషయాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉన్నాయని గమనించిన నిర్వాహకులు, న్యాయనిర్ణేతలు దక్షిణ భారత స్థాయిలో ద్వితీయ బహుమతిని యు . వినయ్ కుమార్ మరియు జడ్పిహెచ్ఎస్, ఇస్నాపూర్, పటాన్చెరు మండల విద్యార్థులు అంకిత్ కుమార్, శాంసన్ వారి గైడ్ టీచర్ భాస్కర్ దేశ్ లకు ప్రత్యేక బహుమతిని అందుకోవడం జరిగింది వీరికి పుదుచ్చేరి స్పీకర్ సెల్వం ,విద్యాశాఖ మంత్రి నమఃశివాయ%శీ%, విశ్వేశ్వరయ్య మ్యూజియం డైరెక్టర్, యస్ సి ఆర్ టి డైరెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, బహుమతిని అందజేయడం జరిగింది. దక్షిణ భారత స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయుడు వినయ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా విద్యాశాఖ అధికారి బాగా వెంకటేశ్వర్లు డిసిఇబి సెక్రెటరీ లింభాజీ , సి. ఎం. ఓ వెంకటేశం ఏ.ఎం.ఓ అనురాధ జిల్లా సైన్స్ అధికారి పి.సిద్దారెడ్డి అభినందించారు.

## ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెన్షన్

**పిల్లలతో పనిచేస్తున్నారన్న ఆరోపణ**

**కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసిన డీఈఓ**

సంగారెడ్డి, జనవరి 25 (సిరి న్యూస్) :

సంగారెడ్డి పట్టణంలోని ఏపీహెచ్ బి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో పనులు చేయిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ముగ్గురిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం పాఠశాల సమయంలో పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న రాళ్లు ఇతర సామాగ్రిని విద్యార్థుల తో పని చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే కలెక్టర్ క్రాంతి వల్లూరు స్పందించారు.వెంటనే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ని ఆదేశించడంతో విచారణ జరిపిన జిల్లా విద్యాధికారి ఇందుకు కారణమైన పాఠశాల కు చెందిన ముగ్గురు ఎస్జిటి ఉపాధ్యాయులు మంజుల, శారద, నాగమణిలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సంబంధిత సమస్యపై కార్మిక శాఖ అధికారులతో విచారణకు కలెక్టర్ ఆదేశించారు.

## అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండా

**చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**



గజ్వేల్ జనవరి 25(సిరి న్యూస్):

గణతంత్ర దినోత్సవాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పప్పు దినుసులను ఉపయోగించిఅరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండాను శనివారం రోజు చిత్రించి దేశభక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ మూడు రకాల పప్పు దినుసులు ఎర్రపప్పు, బియ్యం, పెసర్లు ఉపయోగించి మువ్వన్నెల జెండాను చిత్రించానని తెలిపారు.

## మెడికల్ కంపెనీలను సందర్శించిన రాజ్యసభ సభ్యులు

అమీన్‌పూర్, జనవరి 25 సిరి న్యూస్:

అమీన్ పూర్ మండలం సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్కులోని రెండు కంపెనీలను నలుగురు రాజ్యసభ సభ్యులు సందర్శించారు. ఎంపీ రాజ్యసభ సభ్యులు బృందం పర్యటించి మెడికల్ డివైస్ పార్క్ లో ఉన్న పరిశ్రమ నిర్వాహకులు తయారీదారులతో చర్చించటానికి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మస్యూటికల్స్ అండ్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులతో కలిసి ఫిర్యాదుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ బృందంలో రాజ్యసభ సభ్యులగు నిరంజన్ దాస్ గుప్తా, భామ రేబియా, సుభాష్ కుంతియా,రంగువార నర్మార్య, పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

ఎన్నో పోషకాలు ఉన్న బియ్యంపై లబ్దిదారుల విముఖత
రేషన్ దుకాణాలు, లబ్దిదారుల నుంచి నేరుగా కొనుగోలు
కొరవడిన అధికారుల పర్యవేక్షణ
రోజుకు క్వింటాళ్ల లో తరలింపు
దళారులను ఏర్పాటు చేస్తున్న మిల్లర్లు ?



ఝరాసంగం, జనవరి 25 (సిరి న్యూస్) :

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నపేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. బియ్యం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో రోజుకు క్వింటాళ్ల లో రేషన్ బియ్యం తరలిపోతున్నాయి. మిల్లర్లు దళారులను ఏర్పాటు చేసుకుని వారిని గ్రామాల్లో కి పంపుతున్నారు. వీరికి రోజు కు క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేసుకొని వస్తే సుమారు రూ, 300 వందలు చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్కొక్కరూ ప్రతి రోజు మూడు క్వింటాళ్ల బియ్యాన్ని టీవిఎస్ ద్విచక్ర వాహనాలపై సంచులలో తరిలిస్తున్నారు. గ్రామాల్లో లబ్దిదారుల నుంచి కాకుండా రేషన్ డీలర్లు నుంచి కూడా కొనుగోలు చేస్తున్నాట్లు తెలుస్తుంది. కిలో పిడిఎస్ బియ్యం కు రూ. 22 లు చెల్లించి దళారులు కొనుగోలు చేస్తున్నారు. ఇంతా రేషన్ బియ్యం దందా ఝరాసంగం మండలంలో కొనసాగుతున్న సంబంధిత అధికారులు అడ్డుకట్ట వేయడం లేదు.

ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల నుంచి దళారులు సుమారు 15-20 రేషన్ బియ్యాన్ని టీవిఎస్ ద్విచక్ర వాహనాల పై ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కొంత మంది రేషన్ డీలర్లు విరితో సంబంధాలు ఏర్పరుచుకొని నేరుగా రేషన్ దుకాణాల వద్ద అమ్మకాలు జరుపుతున్నాట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిలోకు రూ, 15-22 లకు ఉచిత రేషన్ బియ్యం అమ్ముతున్నట్లు తెలుస్తుంది. పిడిఎస్ బియ్యంలో ఎన్నో పోషకాలు ఉన్న లబ్దిదారులు కూడా విముఖత చూపుతూ దళారులకు అమ్ముతున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొంతమంది రేషన్ డీలర్లు లబ్దిదారులకు బియ్యం ఇవ్వకుండానే వారి చేతి ముద్ర తీసుకొని ఎంతో కొంత చెల్లిస్తున్నారు.

**కొందరు డీలర్లే సూత్రదారులు...**

మండలంలో కొంత మంది డీలర్లు రేషన్ బియ్యం అక్రమ రవాణా కు సూత్ర దారులగు మారుతున్నారు. డీలర్లు కొనుగోలు దారులతో మధ్య వర్తిత్వం ఏర్పాటు చేసుకొని దుకాణాల వద్దే అమ్మకాలు జరుపుతున్నట్లు బహిరంగంగానే ఆరోపణలుహొవస్తున్నాయి.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నారాయణఖేడ్, జనవరి 25 (సిరి న్యూస్):



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని బంజారా సేవాలాల్ సంఘ%శీ% నాయకులు. కలిసి వినతి పత్రం అందజేసిన కరీంనగర్ కేంద్రంలో బంజారా సేవాలాల్ సంఘ నాయకులు కలిసి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘ మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, బిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్ సింగ్ నాయక్, రాజు నాయక్, శభాష్ జాదవ్, రెడ్యా నాయక్,మోహన్ నాయక్, శ్రీనివాస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బీజేపీ బుల్డోజర్ పాలన




## పెట్టుబడీదారుల కోసం కార్మిక చట్టాలు అణచివేత

## బ్రిటీష్ పాలనను తలపిస్తున్న మోడీ సర్కార్

## తెలంగాణలో సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం

## తెలంగాణ, కర్ణాటకలో బీజేపీకి అనుకూలంగానే ప్రభుత్వాలు

## సీపీఎం మహాసభలో పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 25(సిరి న్యూస్) :

దేశంలో మోడీ సర్కార్ బుల్డోజర్ పాలన కొనసాగిస్తుందని, ఈ వ్యవస్థను సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ స్పష్టం చేశారు. సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలకు శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భూమి కోసం, భుక్తి కోసం పోరాడి తెలంగాణలో ఎందరో అమరులయ్యారని వాపోయారు. కార్మికుల కష్టాన్ని దోచుకుని 400 రేట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. కార్మికులు, రైతులు కలిసి పోరాడితే పెట్టుబడిదారీ వ్యవస్థను ఎదిరించగలమని పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఉన్న నాయకులు పైకి రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నా లోపల మాత్రం మానువాదం ఉందన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని అవమానించారని, అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కులాలు, మతాలుగా విభజించి గోడవపెట్టి లబ్ది పొందాలని బీజేపీ చూస్తుందన్నారు. మత రాజకీయాలపై ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. కానీ తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీకి వ్యతిరేకంగాహొపనిహొచేయడంహొలేదన్నారు. కార్మికులు, రైతులు పేదల పక్షాన సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఆరోపించారు. నాలుగో మహాసభలను నిర్వహించేందుకు కార్మికులు స్వచ్ఛందంగా డబ్బులు ఇచ్చి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్మికులు కష్టపడి సంపాదించుకున్న డబ్బులను మాసభలకు ఇవ్వడం అభినందనీయమన్నారు. దేశంలో రాజకీయ వ్యవస్థలో కార్మికులు, కర్షకులు ఎంతో ముఖ్యమన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో పెట్టుబడిదారులను ప్రోత్సహించి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పని కాకుండా 13 గంటల పని చేయవలసిన పరిస్థితి మోడీ ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. పెట్టుబడిదారులను ప్రోత్సహించి కార్మికుల శ్రమ దోపిడిని చేస్తుందన్నారు. కార్మికులకు అండగా సిపిఎం పార్టీ ఎప్పుడు ఉంటుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం రైతుల నుంచి 12,500 ఎకరాలు భూమిని తీసుకుంటే ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

**జమిలీ ఎన్నికలు వస్తే ప్రాంతీయ పార్టీలు ఖాళీ..: బీవీ రాఘవులు**

దేశంలో ఒకే ఓటు, ఒకే ఎన్నికలు వస్తే తెలుగు రాష్ట్రాల్లో బీఆర్ఎస్, వైసీపి, టీడీపీ పార్టీలు కనుమరుగవుతాయని, ఆఖరికి కాంగ్రెస్ పార్టీ పని కూడా అయిపోతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు తెలిపారు. జమిలీ ఎన్నికలు బీజేపీ రాజకీయ లబ్ది కోసమేనని తెలిపారు. ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ రూ.400 కోట్లతో రుషికొండలో ఇల్లు కట్టారని, రూ.5వేల కోట్లతో అంబానీ ముంబైలో ఇల్లు కట్టారని తెలిపారు. ఇప్పుడున్న పార్టీలన్నీ సంసన్న, దోపిడీ, పెట్టుబడీదారుల పార్టీలని, ప్రజల, పేదల, కర్షకుల పార్టీ కేవలం సీపీఎం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్ని దివాలా తీయించి విద్యార్థులని ప్రయివేటు పాఠశాలకు పంపుతున్నారని విమర్శించారు. ఈ మహాసభలో సీపీఎం నాయకులు తమ్మినేని వీరభద్రం, చుక్క రాములు, జయరాజ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**ఎరుపెక్కిన సంగారెడ్డి...**

సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో పట్టణం ఎరుపెక్కింది. మహాసభలకు జాతీయ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్రం నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు తరలివచ్చారు. పట్టణంలో ప్రధాన రహదారిలో ఎర్రజెండాలు, తోరణాలు రెపరెపలాడాయి.

# భిన్నత్వంలో ఏకత్వం..
# ఇది మన దేశ ఐక్యమత్యం



## విభిన్న సంస్కృతిలోనూ సహనం.. ఇది మన తత్వం

సిరి న్యూస్/గుమ్మడిదల

దేశ ప్రజల ఆశలు ఆశయాలను జాతీయ పతాకం ప్రతిబింబిస్తుంది. పథకాన్ని ఎలా ఎగరవేయాలో ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా వివరంగా పేర్కొంది. సాధారణ ప్రజానీకం, ప్రైవేటు ప్రభుత్వ సంస్థల పతాకాన్ని ఎగురవేయుటకు ఏ విధమైన నియంత్రణలు లేవు. అయినా జాతీయ పతాకం హోదా గౌరవాన్ని పరిరక్షించుటకు రాజ్యాంగంలో పలు మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి. జాతీయ పతాకాన్ని ఎలా ఎగురవేయాలో తెలియక పలువురు ఇష్టమొచ్చినట్లు ఆవిష్కరిస్తున్నారు. అది చట్ట ప్రకారం నేరం. అంతే కాకుండా మన జాతిని మనమే అగౌరవ పరుచుకోవడమే.భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని కార్యాలయాలలో ఉత్సవాలకు సిద్ధ%శీ%.జె%శీ%డా విధివిధానాలపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం

**జాతీయ పతాకం విధి విధానాలు..**

-జాతీయ పతాకం ఎల్లప్పుడూ గౌరవప్రదమైన స్థానంలో విశిష్ట ప్రదేశాలలో ఉండాలి.

- ఎగురవేయు సమయంలో పతాకం పైభాగంలో కాషాయం రంగు ఉండాలి.
- పతాకాన్ని ఏదైనా ఇతర పతాకాలున్న స్తంభంపై ఎగురవేయరాదు.
- పతాకాన్ని తోరణంగా గాని అలంకరణ నిమిత్తం గాని స%శీ%కేతంగా గాని ఉపయోగించరాదు.
- పతాకం పొడవు వెడల్పు3:2  నిష్పత్తిలో ఉండాలి.
- జెండా మధ్య భాగంలో ధర్మచక్రం రంగు బ్లూ రంగులో ఉండాలి ఈ చక్రంలో 24 రేఖలు ఉండాలి.
- జాతీయ జెండాను అలంకరణ కోసం వాడకూడదు.
- పాడైపోయిన శిథిలావస్థకు చేరిన పతాకాన్ని దాని గౌరవానికి భంగం కలిగించకుండా ఉంచాలి.
- బహిరంగ ప్రదేశాలలో ఎగురవేస్తే పతాకాన్ని సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మాత్రమే ప్రదర్శించాలి.
- పతాకాన్ని  ఏ విధమైన వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగించరాదు.

**త్రివర్ణ పతాకం..**

మన దేశానికి జాతీయ చిహ్నాలు ఉన్నాయి. వాటిలో మొదటిది జాతీయ పతాకం త్రివర్ణ రంగులు. మన జెండాలో అడ్డంగా మూడు రంగులు మధ్యలో ధర్మ చక్రం ఉంటాయి. పతాకానికి పైన కాషాయం మధ్యలో తెలుపు కింద భాగాన ఆకుపచ్చ రంగులు కలిగి ఉంటాయి. మధ్యలో 24 రేఖలు గల ధర్మచక్రం నీలిరంగులో ఉంటుంది. అది కాషాయం ఆకుపచ్చ రంగును తాకుతూ మధ్యలో ఉంటుంది కాషాయం త్యాగానికి సహనానికి చిన్నం. తెలుపు శాంతి విశ్వాసానికి ప్రతికగా పేర్కొంటారు. ధర్మ చక్రం నియంతరాయమైనా చలనానికి ప్రతీకగా చెబుతారు.

## జాతర పత్రిక ఆవిష్కరణ

సిద్దిపేట రూరల్, జనవరి 25 (సిరిన్యూస్) :

పుల్లూరు బండ లక్ష్మీ నరసింహ స్వామి జాతర పత్రిక మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు.  హరీష్ రావును జాతరకు రావాలని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పుల్లూరు ఆలయ వంశ పారంపర్య అర్చకులు రంగాచారి, రామ్ పంతులు, మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, ఎంపీటీసీ వెంకట్, బిఆర్ యస్ పార్టీ నాయకులు గడ్డం తిరుపతిరెడ్డి, ఒగ్గు మురళి, తోరణాల దుర్గారెడ్డి,కుంచం శ్రీను, కోడూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లలసుధకర్, పడాల శ్రీకాంత్, చింతకుంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థుల
# మానవహారం

చిలిపిచేడ్, జనవరి 25 (సిరి న్యూస్) :



మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలిపిచేడ్ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓటర్స్ డే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి ఓటర్స్ డే ప్రతిజ్ఞ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ చౌహన్ ఏ ఎస్ ఐ మిస్బొద్దీన్ కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు ఆదినారాయణ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

చేగుంట, జనవరి 25, (సిరిన్యూస్) :



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని బిజెపి పార్టీ జిల్లా సామజిక ప్రముఖ్ భైరం నర్సింహులు అన్నారు. పార్టీ ఆదేశాన్ని సారం ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చేగుంట పట్టణం లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.  ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని గుర్తు చేశారు. రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న అందజేసి ఆయనను గౌరవించాలని తెలిపారు. అనంతరం సఫాయి  కార్మికులకు శాలువాతో సన్మానించారు  ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కరణం గణేష్,జిల్లా పరిరక్షణ అధ్యక్షుడు నాగరాజు, ,చింతల భూపాల్,సోమా సురేష్, కావేటి వెంకటేష్, సాయిబాబా,శివ, సఫాహి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం

శివంపేట్ జనవరి 25 (సిరి న్యూస్) :



శివంపేట మండలం బొజ్య తాండ గ్రామపంచాయతీలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన జెమిని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ

చేగుంట, జనవరి 25 (సిరిన్యూస్) :

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింహులు తండ్రి మృతిచెందిన విషయం తెలుసుకొని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు, సంఘసేవకులు పరంజ్యోతి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఊసమ్మొద్దీన్, మోహన్ నాయక్,కాషాబోయిన శ్రీనివాస్, మహేష్, ,నాగార్జున, శ్రవణ్ కుమార్,తదితరులుహోపాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలుకు నేడు శ్రీకారం



- జిల్లావ్యాప్తంగా 544 గ్రామ సభల నిర్వహణ
- 469 గ్రామాలు, 75వార్డుల్లో సర్వే పూర్తి
- జిల్లాలో 69,284 దరఖాస్తుల స్వీకరణ
- దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, జనవరి 25 సిరి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటి నుండి అమలు కానున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని (469) గ్రామాలతో పాటు మున్సిపాలిటీలోని(75) ప్రతి వార్డులో గ్రామ సభలు నిర్వహించి సర్వే పూర్తి చేశామన్నారు. ఈ సర్వేలో తమకు 69,284 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో రైతు భరోసా 308, ఇందిరమ్మ ఇళ్లు 23,383, ఆహారభద్రత (రేషన్) కార్డులు 40,092, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 5501 దరఖాస్తులు అందయని నేటి నుండి పైన పేర్కొన్న పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారుల కు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తాసిల్దార్లను అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారం భోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారం భోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని తగు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు ఘనత కాంగ్రెస్‌దే

- అర్హులకు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి
- దావోస్ లో రికార్డు స్థాయిలో ఒప్పందాలు జరిగాయి
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**నర్సాపూర్, జనవరి 25 (సిరిన్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేయాలని ఉద్దేశంతో ప్రజా పాలనలో గ్రామ సభలు నిర్వహణలో భాగంగ నర్సాపూర్ పట్టణం లో ఆంజనేయులు గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి.ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది .ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముందుకు ముందుకు సాగుతున్నారు.దావోస్ లో కొత్త ఒప్పందాలతో తెలంగాణకు రూ.1,78,950 కోట్ల రికార్డు స్థాయి పెట్టుబడులతో 50 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# ఓటు హక్కు వజ్రాయుధం




## తహసిల్దార్ సత్యనారాయణ

**చేగుంట, జనవరి 25 సిరి న్యూస్:** ఓటు హక్కు పౌరులకు వజ్రాయుధం లాంటిదని చేగుంట తాసిల్దార్ సత్యనారాయణ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రం నుండి గాంధీ చౌక్ వరకు టూ కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఓటు ద్వారా అవినీతి లేని పాలనను నిర్మించుకోవచ్చు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుండే ఓటు , ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. గాంధీ ఎదుట మహిళా సంఘాలు సభ్యులు,అంగన్వాడి టీచర్లు ఈ కార్యక్రమంలో , వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# సభా ప్రాంగణాన్ని పరిశీలించిన "ఖేడ్" ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, జనవరి 25 (సిరి న్యూస్):** పట్టణంలోని తైసిల్ గ్రౌండ్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సభా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి , మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, ఎంఈవో మన్మద్ కిషోర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్, గుండె రావు పాటిల్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పండరినాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి, తదితరులు ఉన్నారు.

# నూతన డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



**సంగారెడ్డి, జనవరి 25 (సిరి న్యూస్):** జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'తెలంగాణ ఆగ్రి డాక్టర్స్ అసోసియేషన్' డైరీ -2025 , క్యాలెండర్ అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అందరు రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందజేయాలని సూచించారు .ఈ సందర్భంగా అందరికి 2025 నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెల్పారు. ఈ కార్యక్రములో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ చైర్మన్- అగ్రిడ్రాక్టర్స్ అసోసియేషన్. అంబికాసాని, రాజు.వ్యవసావం అధికారులు శ్రీనివాస్ ప్రసాద్. ఉష. ప్రవీన. సంధ్య. సుందరి. ఉషశ్రీ. నెలవంక. శ్రీకాంత్. రాహుల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొట్టాల యాదగిరికి సన్మానం



**గజ్వేల్ జనవరి 24( సిరి న్యూస్):** అఖిల భారతీయ కొలీ సమాజ్ కార్యవర్గంలో స్థానం లభించడం మరింత బాధ్యత పెంచిందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం రోజు ములుగు మండల ముదిరాజ్ సంఘం నాయకులు అఖిల భారతీయ కొలిసమాజ్ కార్యవర్గ సభ్యులు కొట్టాల యాదగిరిని గజ్వేల్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉత్తరప్రదేశ్ లో జరిగిన అఖిల భారతీయ కొలీ సమాజ్ సమావేశంలో కొట్టాల యాదగిరి ముదిరాజ్ ను అఖిల భారతీయ కొలీ సమాజ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం పట్ల అఖిల భారతీయ కొలి సమాజ్ అధ్యక్షులు వీరేందర్ కశ్యప్, కార్యానివాహక అధ్యక్షులు రోటం భూపతి ముదిరాజ్ ,రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతరావు ముదిరాజ్ లకు ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. అనంతరం కొట్టాల యాదగిరి మాట్లాడుతూ అఖిల భారతీయ కొలీ సమాజ్ కార్యవర్గ సభ్యునిగా ఎంపిక కావడం గజ్వేల్ ముదిరాజ్ సంఘాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కల వెంకటేష్ ముదిరాజ్, నీల నర్సింలు ముదిరాజ్, నీల కృష్ణ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న
# పద్మిని దామోదర్ రాజనర్సింహ



**అందోల్, జనవరి 25 (సిరి న్యూస్) :** అందోల్‌లో రంగనాథ స్వామి కళ్యాణోత్సవానికి పద్మిని దామోదర్ రాజనర్సింహ హాజరై స్వామివారికి పువ్వుల హారాలు అర్పించారు, ఆమెతోపాటు శేరి సునీత జగన్మోహన్ రెడ్డి పూజలో పాల్గొన్నారు.పూజల్లో ఆలయ ప్రధాన అర్చకులు చిదిరే శామ్ నాథ్ శర్మ, మాజీ కౌన్సిలర్ రాచకొండ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ, ప్రస్తుత కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్, ప్రస్తుత కౌన్సిలర్ చిట్టిబాబు, ఆమె వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రంగనాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత



**ఝరాసంగం జనవరి 26 సిరి న్యూస్:** అత్యవసరమైన పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానలో చికిత్సలు పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని ప్యార వరం మాజీ సర్పంచ్ తనయుడు రాజ్ కుమార్ అన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సహకారంతో శనివారం మండల పరిధిలోని ప్యారవరం గ్రామాని చెందిన బేగరి అరుణ్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాణిక్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నారాయణఖేడ్, జనవరి 25 (సిరి న్యూస్) :** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండరును జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారుఅనంతరం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఆయనకు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్, జతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రాం రాజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మోహన్ గౌడ్,అశోక్ గౌడ్. గౌడ సంఘం నాయకులు రాంచెందర్ గౌడ్, ఖేడ్ మాజీ ఉప ఎంపిపి మాణిక్ గౌడ్, విఠల్ దాస్ గౌడ్,సుదర్శన్ గౌడ్,కల్లుగీత కార్మిక సంఘం ఖేడ్ డివిజన్ అధ్యక్షులు నరసింహా గౌడ్,నాయకులు భూమా గౌడ్, శంకర్ గౌడ్,సంఘం కంగ్టి మండల ఉపాధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్,నాయకులు సుభాష్ గౌడ్,జనార్ధన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ

- సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం
- రంగంపేటకు చేరిన అమరవీరుల జ్యోతి యాత్ర

# ప్రాణత్యాగాల సాక్షిగా సీపీఎం పోరాటాలు



**కొల్చారం, జనవరి 25 సిరి న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికై సాయుధ రైతాంగ పోరాటాలు చేసిన అమరుల సాక్షిగా సిపిఎం పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సీపీఎం 4వ మహాసభల సందర్భంగా జ్యోతి యాత్ర కొల్చారం మండలం రంగంపేటకు చేరుకుంది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి లో నిర్వహించే భారీ బహిరంగ సభకు బైక్ ర్యాలీగా అమరవీరుల జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సిపిఎం తెలంగాణ నాల్గవ మహాసభల సందర్భంగా రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. సాయిధరైతంగా పోరాటంలో అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని అమరుల సాక్షిగా అమర వీరుల జ్యోతిని ప్రారంభించడం జరిగింద న్నారు. కామ్రేడ్ కేవల్ కిషన్ పోరాటాస్ఫూర్తిని మెదక్ జిల్లాలోకొనసాగిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ



**అందోల్, జనవరి 25 సిరి న్యూస్:** అందోల్ రేషన్ కార్డులో, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 8వార్డ్ లో మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ రాచకొండ ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని నిరుపేదలకు, రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి చేరే విధంగా క్షేత్రస్థాయిలో సర్వే పరిశీలించి. ఏమన్నా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సూచించాలని వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలును.

అమలు చేయడం కోసం సర్వే పరిశీలన. వేగవంతం చేసి ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయాలని ఆదేశిం చారు. గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరికరంలోనికి తీసుకొని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్ర మానికి గ్రామంలోని పెద్దలు, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, రాములు, ప్రణవి, ఆర్పీ రొయ్యల అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , రాచకొండ శివ ప్రసాద్ గౌడ్, కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్ ,బండల సంతోష్ , ఎండి షేఖిల్, కోట నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడి చర్చల మధ్య ముగిసిన
# సంగారెడ్డి మున్సిపల్ చివరి పాలక సమావేశం





**సంగారెడ్డి, జనవరి 25 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బొంగులో విజయలక్ష్మి రవి అధ్యక్షతన మున్సిపల్ చివరి పాలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ కౌన్సిలర్ల వాదోపవాదాల మధ్య కొనసాగింది, ఒకరికి ఒకరు దూషణలు చేసుకుంటూ సమావేశం కొనసాగింది. ప్రిన్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని విరు పార్టీల కౌన్సిలర్లకు నచ్చజెప్పి సమావేశాన్ని కొనసాగించారు. నేటితో పాలకవర్గ పదవీ కాలం ముగియనుంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు కమిటీ సభ్యుల పేర్ల మార్పులో గందరగోళం జరిగిందని అధికార పార్టీ నాయకులు సూచించిన పేర్లను కమిటీలో చేర్చాలని బిజెపి నేతలు కమీషనర్ తో వాగ్వివాదానికి దిగారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బొంగులో విజయలక్ష్మి కౌన్సిలర్స్, ప్రిన్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి



- పదవి కాలంలో విజయవంతంగా పనిచేశాం
- మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్
- నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన

**మెదక్ ప్రతినిధి, జనవరి 25 సిరి న్యూస్:** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లోని వార్డు సభ్యుల పదవీకాలం శనివారంతో పూర్తి అయింది. నేటి నుండి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుంది. మేజర్ మున్సిపాలిటీ మెదక్ తో పాటు రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ లలో శనివారం నాడు చివరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా తోటి సభ్యులు సహకరించి మెదక్ పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, పార్టీలకు సంబంధం లేకుండా కుటుంబసభ్యుల వలె కలిసి మెలిసి కష్టసుఖాలు పాలుపంచుకొని పదవి కాలంలో విజయవంతంగా పనిచేశామని చేశామని గుర్తు చేశారు. అనంతరం ప్రతి వార్డు సభ్యునికి శాలువాతో సన్మానం చేయగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గడిచిన ఐదు సంవత్సరాల అనుభూతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మామిళ్ళ ఆంజనేయులు, లక్ష్మీనారాయణ గౌడ్, ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, ఆర్కే శ్రీనివాస్, దొంతి లక్ష్మి, గోదల మానస, చోళ మేఘమాల, ఆవర్ శేఖర్, వంజరి రాజు,మేడి కల్యాణి, రుక్మిణి, బట్టి లలిత, వసంత్, రాజలింగం, కిషోర్, విశ్వం, కొరవి రాములు, సమీ లతో పాటు కోఆప్షన్ నెంబర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం

- తహసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై రంజిత్ రెడ్డి




**కౌడిపల్లి జనవరి 25 (సిరి న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పౌరులకు వజ్రాయుధం లాంటిదని తహసిల్దార్ ఆంజనేయులు,ఎస్సైరంజిత్‌రెడ్డి,లుఅన్నారు.శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ స్థానిక బస్టాండ్ వద్దకు నిర్వహించారు. ల కార్డులు చేత పట్టుకొనివిద్యార్థులుఓటుహక్కుప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగాతాసిల్దార్ఆంజనేయులుఎస్సైరంజిత్‌రెడ్డి,లు మాట్లాడుతూప్రజాస్వామ్యనిర్మాణంలోఓటుకు ఎంతోప్రాధాన్యతఉంటుందన్నారు.ఓటుద్వారా అవినీతిలేనిపాలననునిర్మించుకోవచ్చుఅన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకలిగిఉండాలనిసూచించారు.విద్యార్థిదశ నుండే ఓటు , ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాల్సిన ఎంతైనా ఉందన్నారు . తెలిపారు. ఈ కార్యక్రమంలో , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య,డిప్యూటీతాసిల్దార్‌మహమ్మద్‌జహీర్, ఆర్ ఐ శ్రీహరి, కళాశాల అధ్యాపక బృందం ,విద్యార్థినివిద్యార్థులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దివ్యాంగులకు 5శాతం కేటాయించాలి



**సంగారెడ్డి, జనవరి 25 ( సిరి న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో దివ్యంగులకు ఐదు శాతం కేటయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరుతూ జిల్లా దివ్యాంగుల జె ఏ సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏవో పరమేష్ కి వినతిపత్రం ఇచ్చిన దివ్యాంగుల జె ఏ సి కన్వీనర్ అమిదిపురం మహేష్ కుమార్,ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర లు ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2018 లో ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ఎం ఎస్ నెంబర్ 1 ప్రకారం దివ్యంగుల కు ప్రభుత్వము అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకల్లో ఐదు శాతం రిజర్వేషన్ లు కల్పించాలని స్పష్టంగా ఉందని,ఇట్టి జి ఓ ప్రకారం జిల్లాలో ని దివ్యంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదుశాతం ఇండ్లు కేటాయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని దానికి జిల్లాలోని ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ ల కు జిల్లా కలెక్టర్, తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదే విదంగా అంత్యోదయ రేషన్ కార్డు లలో కూడా దివ్యంగులకు ప్రాధాన్యం ఇచ్చి, దివ్యంగులకు రాజ్యాంగం కల్పించిన చట్ట బద్ధ హక్కులు కాపాడాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో దివ్యంగుల జె ఏ సి నాయకులు శేగ్గరి వెంకటేష్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూదాతకు ఘన సన్మానం



**కౌడిపల్లి జనవరి 25 సిరి న్యూస్:** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయానికి నాలుగు గుంటల భూ దానం చేసిన గ్రామానికి చెందిన సార సునీత అనంతరామ గౌడ్ లను గ్రామ గౌడ సంఘం సభ్యులు శనివారం చింతల్ హైదరాబాద్ లోని అనంతరామా గౌడ్ నివాసంలో దంపతులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సార రామా గౌడ్ మాజీ ఎంపీటీసీలు శంకర్ గౌడ్ ,కిషోర్ గౌడ్ సంఘం సభ్యులు అంజాగౌడ్,రమేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెచ్ఎంకు సన్మానం



**చిలిపిచేడ్, జనవరి 25 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలోని చిలిపిచేడ్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌ని ఎస్టియు చిలిపిచేడ్ మండల శాఖ పక్షాన సన్మానించడం జరిగింది. ఇదివరకు హెచ్‌ఎం గా డు హైస్కూల్లో పనిచేసిన వేదశ్రీ బదిలీపై శివంపేట పాఠశాలకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు వెంకట కృష్ణ, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్,కోశాధికారి నవీన్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్స్ డే విద్యార్థుల మానవహారం



**చిలిపిచేడ్ జనవరి 25 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలిపిచేడ్ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓటర్స్ డే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి ఓటర్స్ డే ప్రతిజ్ఞ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ చౌహాన్ ఏ ఎస్ ఐ మిస్బొద్దీన్ కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు ఆదినారాయణ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో విద్య



**శివంపేట్ జనవరి 25(సిరి న్యూస్ ):**అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తామని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండలంలోని బిక్య తండా ఉసిరికపల్లి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష, వసుమతి మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి సక్కుబాయి లాకీ బాయ్, సుగుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**ఝరాసంగం జనవరి 25 సిరి న్యూస్:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటు పది అనంతరం విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వివిధ కోర్సులపై వివిఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం మండల పరిధిలోని కుప్పానగర్ ఉన్నత పాఠశాల, మాచ్నూర్ లోని కేంద్రీయ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హైదరాబాదులోని బాచుపల్లి వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బృందం పరీక్ష సామాగ్రి (ప్యాడ్లు, పెన్నులు) లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ప్రొఫెసర్లు సందీప్ చైతన్య, హరిప్రియ, రమేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, వివిఎస్ఆర్ కళాశాల బృందం, పాఠశాల సిబ్బంది, నాయకులు రాజుస్వామి, రాజరత్నం, దేవిపుత్ర,తుల్జారాం ,కార్తీక్,సంతోష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



**సంగారెడ్డి, జనవరి 25 ( సిరి న్యూస్ ):** శ్రీ మహాలక్ష్మి గోదా సమేత విరాట్ వేంకటేశ్వర స్వామివారి పుష్కర 12 వ వార్షిక బ్రహ్మోత్సవములు తేది 31-01-2025 నుండి 05-02-2025 వరకు జరుగుతాయి అని శ్రీవైకుంఠపురము ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ డాక్టర్ కందాడై వరదాచార్య స్వామి వారు తెలిపారు. ఉత్సవ వివరాలకోసం బ్రహ్మోత్సవ ఆహ్వాన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్,శ్రీ జగన్నాథ తదియారాధన,శ్రీ గోకులం గోశాల, యువ వికాస్ యువత విభాగం,దశావతార మహిళా గోష్ఠి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా?

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**చేగుంట జనవరి 25 (సిరి న్యూస్):** గత పదేండ్లు ఇటు టిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి ఏనాడైనా గ్రామసభలు నిర్వహించి ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని రెండు పార్టీలను విమర్శించారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్దిదారులను ఎంపిక చేస్తుంటే, ఇది చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక పర్యాయం, టీ ఆర్ ఎస్ ,రామలింగారెడ్డి, అతను చనిపోయినప్పుడు బిజెపి, మళ్ళీ ఎలక్షన్ లో టీ అర్ ఎస్ ఎమ్మెల్యే (ప్రస్తుతం),అధికారంలో ఉంటే నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా చేగుంట కు వచ్చి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అయన స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడు లేడని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా బిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని నవీన్ కుమార్ ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాన్ దీన్, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, సినియర్ నాయకులు కాషా బోయినా శ్రీనివాస్ తదితరులు పాల్గున్నారు

# నేడు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ

- విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు
- శకటాల ప్రదర్శన, అసెట్స్ పంపిణీ: కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, జనవరి 25 సిరి న్యూస్:** నేడు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి ప్రశంషా పత్రాలు అందచేయుట అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుం దని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని ఆయన సూచించారు. మినిట్ టూ మినిట్ కార్యక్రమం సజావుగా జరిగేలా అనౌన్స్ మెంట్ చేయాలని చెప్పారు. అథితులకు ఏర్పాటు చేయు సీటింగ్ లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఓటర్ల దినోత్సవ ర్యాలీ

**శివంపేట్ జనవరి 25(సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే మండల వివిధ శాఖల అధికారులు ర్యాలీ కార్యక్రమా న్ని చేపట్టారు. అనంతరం మండల అధికారులు విద్యార్థులచే ఓటర్లు ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలి అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శివంపేట మండల ఎమ్మార్వో కమలాద్రి చారి మా ట్లాడుతూ నేటితరం యువతకు ఓటు యొక్క విలువ ఎలక్షన్ల ప్రక్రియ గురించి వివరిం చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క రూ ఓటు హక్కు అమలు చేసుకోవాలి. నూతన ఓటరు అప్లికేషన్ కొరకు ఫారం-6 అడ్రస్ తారుమారు కొరకు ఫారం- 8 ఇత రాత్రా ఓటరు అప్లై ప్రక్రియ చేసుకునే విధానా న్నియువతి యువకులకు తెలియజేశారు. అనంతరం శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే నాయకుని ఎన్నుకోవాలని, మంచి వారిని ఎన్నుకునే అవకాశం మన చేతిలోనే ఉన్నదని అదే ఓటు హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కమలాద్రి చారి, డిప్యూటీ తాసిల్దార్ షఫీ, శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి, విద్యాధికారి బుచ్చా నాయక్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృం దం, అంగన్వాడీ టీచర్లు, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ ఓటరు దినోత్సవం

**గజ్వేల్ జనవరి 25 (సిరి న్యూస్):** గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల ( అటానమస్ ) లోని రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో 75 వ ఓటర్ దినోత్సవము ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ న నిక్కత్ అంజుమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను మన దేశం కలిగి ఉందని, నేటికీ ఎలక్షన్ కమిషన్ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ప్రపంచంలోని అగ్ర రాజ్యాలకు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థని దిగ్విజయంగా కొనసాగించడంలో ఆటుపోట్లు ఎదురయ్యాయని తెలిపారు. మన దేశం మాత్రం ప్రపంచంలోనే దాదాపు 100 కోట్ల ఓట్లను కలిగి ఉండి కూడా ప్రజాస్వామ్య వ్యవస్థను విజయవంతంగా కొనసాగించడం



మనందరికీ గర్వకారణమని అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును నేటి యువత బాధ్యతాయుతంగా కుల, మత, ప్రాంత, భాష, మద్యం, డబ్బు, రాగద్వేశాలకతీతంగా వినియోగించాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణపతి రావు, ఐ.కూ.ఏ.సి కోఆర్డినేటర్ వెంకటేష్, ఎన్.సి.సి కోఆర్డినేటర్ డా.మహేందర్ రెడ్డి,ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్స్ డా. మహేందర్, డా. రామచంద్రం, డా. పెద్దిరాజు, డా. అలివేలు, డా. కవిత, వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసయ్య, నరేష్, శివ, మార్కండేయ, శ్రీధర్, చాంద్, సాయి రమేష్ విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి క్యాండిడేట్స్ తదితరులు పాల్గొన్నారు.




# సీపీఎం 4వ రాష్ట్ర మహాసభ

# దృశ్యమాలిక

సిరి సంగారెడ్డి ప్రత్యేక ప్రతినిధి















